రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా వీర్లపల్లి శంకర్

**నందిగామ డిసెంబర్11,(ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్‌ను కాంగ్రెస్ హైకమాండ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వీర్లపల్లికి చెందిన శంకర్ రాష్ట్ర స్థాయి కేడర్‌లో స్థానం సంపాదించడంతో పార్టీ కార్యకర్తల్లో నూతనోత్తేజం వచ్చిన ట్లయింది.స్వచ్ఛమైన నిర్మలమైన మనస్సు కలిగి అనుక్షణం ప్రజా సేవకే అంకితమైన శంకర్‌కు రాష్ట్ర స్థాయిలో పదవి రావడం గర్వం చదగినదని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,ఎంపిటిసి దేవరే కుమార స్వామి గౌడ్ లె హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిలా భావించే శంకర్ ఎండి పోతున్న మొక్కకు నీరుపోసి బ్రతికించినట్లుగా షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చాడని కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య,మేకగూడ సూక్యానాయక్‌లు అభిప్రాయం వ్యక్తం చేస్తూ అభి నందనలు తెలియజేశారు.వీర్లపల్లి టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమించిన ఏఐసిసి జనరల్ సెక్రెటరి కేసి వేణుగోపాల్‌కు,టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అసెంబ్లీలో బీసీలకు 75 సీట్లు కేటాయించాలి

కొడంగల్, డిసెంబర్ 11(ప్రభాతవార్త)

జనాభాలో 56శాతం ఉన్నటువంటి బీసీలకు జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 75 సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నట్లు జాతీయ బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా బీసీలు ఓట్లు వేసే యంత్రాలుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.75 సంవత్సరాలుగా బీసీ కులాల్లోని కొన్ని వర్గాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కక పోవడం విచారకరమన్నారు.రానున్న ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని లేని పక్షంలో రాజకీయ పార్టీలకు బీసీల సత్తా ఏమిటో చూపిస్తామ న్నారు. బీసీలందరూ ఓటు బ్యాంకుగానే కాకుండా రాజ్యాధికారం దిశగా ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# తాండూరు టిఆర్ఎస్ టికెట్ నాదే

### ప్రజాసేవకే నా జీవితం అంకితం
### పార్టీ అభివృద్ధికి ఎంతోగానో కృషి చేస్తా
### మాజీ మంత్రి, ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న పి.మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తాండూరు నియోజవర్గంలో నాలుగు పర్యాయములు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయములు ఎంఎల్‌సిగా ఉండి సేవచేసిన తనకే రానున్న ఎన్నికలలో టిఆర్ఎస్‌పార్టీ టికెట్ వస్తుందని, ఎమ్మెల్యేగా గెలిచేది కూడా తానేనని మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రింగ్ రొడ్డుకు రూ.100 కోట్లు, జీవన్గి, మన్‌సాన్‌పల్లి, గాజీపూర్, బుద్దారం, కందనెల్లి బ్రిడ్జిల పనులు చేసింది తానేనని అన్నారు. 1994 నుంచి కార్యకర్తలు తన వెంబడే ఉన్నారని, నమ్ముకున్నవారికి తానెప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. టిఆర్ఎస్‌పార్టీ అభివృద్ధికి తానెంతో కృషిచేసానని, సీనియర్ నాయకునిగా, మంత్రిగా చేసిన తనపై సిఎంకు నమ్మకం ఉందని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో ఎవరు అభివృద్ధి చేసింది ప్రజలందరు గమనిస్తున్నారని, పనిచేసే వారికి ప్రజలు పట్టం కడతారని అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు తాండూరు అభివృద్ధికి రూ.2 నుంచి 3 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు.ప్రస్తుతం ఎంఎల్‌సి నిధుల నుంచే కాకుండా జిల్లా పరిషత్ నిధులను కూడా మంజూరు చేయించినట్లు చెప్పారు.గత ఎన్నికలలో పేరుకు మాత్రమే ఓటమి జరిగిందని కాని గెలిచింది తానేనని అన్నారు. రాజకీయంగా కొందరు పార్టీలోకి వస్తుంటారు పోతుంటారు వారి కోసం కార్యకర్తలు ఆందోళన చెందనవసరంలేదని అన్నారు. సీనియర్ నాయకునిగా ఉంటు నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న తనకే టిఆర్ఎస్ టికెట్ తప్పక వస్తుందని, ఇందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు. జనవరి నుంచి పల్లెపల్లెకు పట్నం కార్యక్రమం నిర్వహి స్తామని, ప్రజాసేవకే తన జీవితం అంకితమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, అబ్దుల్ రవూఫ్, ఎల్మకన్య సొసైటి చైర్మెన్ రవిగౌడ్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి, రుద్రారం అంజిల్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు ఇందూరు ప్రకాష్, తట్టెపల్లి సొసైటి డైరెక్టర్ ఇందూరు మొగులప్ప, మంబాపూర్ యంపిటిసి వై.శ్రీనివాస్, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పద్మమ్మ నర్సిములు గౌడ్, ఎర్రబాలప్ప, వడ్డె శ్రీనివాస్, పి.ప్రకాశం, బోయిని నారాయణ, అంజిలయ్య, సంతోష్,నాయకులు యండి అన్వర్, రెగొండి ఉపసర్పంచ్ శివకుమార్,రుక్మాపూర్ కుర్వ మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

### ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

**పెద్దేముల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఒక్క సీసీ కెమేరా వందమంది పోలీసులతో సమానమని, అందుకు ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అన్నారు. జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి ఆదేశాల మేరకు పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లిలో జిల్లా పోలీసు కళాబృందంచే కరోనా బారిన పడకుండా తగు జాగ్రత్తలు, రొడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్, మూఢ నమ్మకాలు, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, 100 డయల్, షీటిం 181, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణ, గంజాయి, డ్రగ్స్ నిషేదం, సైబర్ క్రైమ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట భాగ్యలక్ష్మి, యంపిటిసి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి భారీ ఊరేగింపు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి పట్టణంలో అయ్యప్ప స్వామీ భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సోమవారం ఘణంగా శంకర్‌పల్లి పట్టణంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి ఉరేగింపు చేస్తున్నట్లు అయ్యప్ప సేవ మండలి సభ్యులు తెలిపారు. ఊరేగింపు సోమవారం ఉదయం 7 గంటలకు హనుమాన్ మందిర్ నుండి అయ్యప్ప దేవాలయం వరకు, అయ్యప్ప స్వామి ఉరేగింపు కార్యక్రమం నిర్వహిచనున్నట్లు తెలిపారు. అలాగే మంగళవారం ఉదయం 10 గంటలకు అయ్యప్ప దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామివారి వార్షిక మహాపడిపూజ మహోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. అన్నదాన ప్రభువులు శంకర్‌పల్లి మున్సిపాల్ కౌన్సిలర్ జులకంటి శ్వేత పాండురంగారెడ్డి, కంకంటి జంగయ్య, ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమం ఉంటుందని అయ్య ప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని తీర్ధ ప్రసాదాలు స్వీకరిం చాలని కోరారు,

## పోచమ్మగుడి నిర్మాణానికి భూమిపూజ



గుడి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి డిసెంబర్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ చెన్నంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి ఆదివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యుడు మూజీబుర్ రహేమాన్,లక్ష్మీ నారాయణ గౌడ్,దశరథం యాదవ్,మస్క వెంకటయ్య,పెంటయ్య గౌడ్,జంగయ్య, కృష్ణయ్య,రామచంద్ర్య,చెన్నయ్య,ఆంజనేయులు,శేఖర్,అంతయ్య,రవి,శ్రీశైలం,సాయి,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా విష్ణుగౌడ్

**తలకొండపల్లి డిసెంబర్11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన విష్ణు గౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి సతిమణి ఆశ్లేష రెడ్డి నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుజ్జల మహేష్ ,జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,సినియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,కల్వకుర్తి సోషల్ మీడియా ఇంచార్జీ అజీమ్ ,యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు జనార్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకటేష్,శ్రీనివాస్ చారి,సుదర్శన్ రెడ్డి, ఆరిఫ్,వెంకటేష్, బాలకృష్ణ,జంగయ్య,ప్రవీణ్ రెడ్డి,సుదర్శన్ రాజు,శివ రమేష్ నాయక్,రాజు గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించిన నాయకులు



శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకుల దృశ్యం

**తలకొండపల్లి డిసెంబర్11,ప్రభాతవార్త :** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం హెచ్ఆర్ఏ పురస్కారం 2022 ఎంపికైన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌కు డబ్ల్యుహెచ్ఆర్ఏ వారిచే నెల్లూరు పట్టణంలో అవార్డు అందు కొని ఆదివారం తన స్వగ్రామ వెల్జాల్‌కు వచ్చిన సందర్భంగా ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూకం శేఖర్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,విజయ్ యాదవ్,మధు యాదవ్, శ్రీరాములు,నరసింహ,శీను,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఘట్‌కేసర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** రోడ్డు వెడల్పు పనుల కారణంగా సోమవారం పలు కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్‌కేసర్ ఏఇ సతీష్‌కుమార్ తెలిపారు. అన్నోజీగూడలో రోడ్డు వెడల్పు పనులు చేస్తున్న కారణంగా సింగపూర్ 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ఆర్‌జికె 11కెవి ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని తెలిపారు. అన్నోజీగూడ రాజీవ్‌గృహకల్పకాలనీ, సూర్యనగర్ సమీప కాలనీల్లో మూడు గంటల పాటు విద్యుత్ నిలిపివేస్తునా న్నమని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఇ కోరారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

### చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ పిలుపు

**చేవెళ్ళ,డిసెంబర్ 11,ప్రభాతవార్త**

ఈ నెల 13వ తేది నుండి 16 వరకు హైదరాబాద్ నగరంలోని ఉస్మా నియా యూనివర్సిటి నిర్వహించే అఖిల భారత ఎస్ఎఫ్ఐ 17వ మహసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. అదివారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరులతో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ నగరంలోని ఉస్మానియా యూని వర్సిటీ ఠాగూర్ అడిటోరియంలో జరుగుతున్న సహసభలకు ముఖ్య అతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ పాల్గోంటా రన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహించే మొట్ట మొదటి సారిగా 17వ అఖిల భారత ఎస్ఎఫ్ఐ మహసభలను జరుపు తున్నామన్నారు.

## మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్సీ నివాళి



పెద్దయ్య పార్థీవ దేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, డిసెంబర్11, ప్రభాతవార్త:** ఆమనగల్లు పూర్వపు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య మృతికి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పెద్దయ్య అకాల మరణం కలచివేసిందని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి ఆదివారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమనగల్లు పట్టణంలో గుజ్జరి పెద్ద య్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మె ల్సీ వెంట ఎంపిపి అనితవిజయ్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ సభ్యుడు వస్పు ల జంగయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, గుత్తి బాలస్వామి, రూపం వెంకట్‌రెడ్డి, విజయ్‌రాథోడ్, మెకానిక్ బాబా తదితరులు ఉన్నారు.

## ఈనెల 13న ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**ఆమనగల్లు, డిసెంబర్11, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల ఎంఆర్ పిఎస్ నూతన కమిటీని ఈనెల 13న ఎన్నుకుంటున్నట్లు ఆపార్టీ మండల ఇంచార్జీ చంద్రకిరణ్ తెలిపారు. పట్టణంలోని లక్ష్మినర్సింహ్మా గార్డెన్స్‌లో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకుని పార్టీ సిద్దాం తాల మేరకు కమిటీని ఎంపిక చేయనున్నట్లు ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం పార్టీ జిల్లా నాయకులు మల్లేపోగు మల్లేశ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమనగల్లు మండల నూతన కమిటీపై చర్చించి డిసెం బర్ 13న మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సమావేశంలో సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, కృష్ణ య్య, విజయచందర్, సత్తయ్య, రవి, దశరథ్, సుదర్శన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గేను కలిసిన బోయ అశోక్‌కుమార్

**తాండూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను తాండూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ అశోక్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం కల్బుర్గిలోని ఆయన నివాసంలో మల్లికార్జున ఖర్గేను అశోక్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆయన కుమారుడు ఏఐసీసీ కర్ణాటక ఇంచార్జ్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబును, తెలంగాణ మీడియా ఇంచార్జ్ చైతన్‌ను కూడ కల్బుర్గి ఎయిర్‌పోర్ట్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారి సూచనల మేరకు తాండూరులో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అశోక్ తెలిపారు.

## కన్నుల పండువగా మల్లన్న ఉత్సవాలు

### ప్రత్యేక పూజలు చేసిన బిసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్



మల్లన్న జాతర ఉత్సవాలలో పాల్గొన్న శుభప్రద్‌పటేల్

**తాండూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** తాండూరు మండలం గౌతాపూర్‌లో మల్లన్న జాతర ఉత్సవాలు కన్నుల పండువగ నిర్వ హించారు. కుర్వ సంఘం ఆహ్వానం మేరకు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మల్లన్న ఆశిస్సులు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాండూరు ప్రాంత ప్రజలు మల్లన్న స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మరోవైపు ఆలయ కమిటి నిర్వహకులు బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజప్ప, ఎంపీటీసీ సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగప్ప, దస్తప్ప, మల్లికార్జున్, శ్రీను, శ్రీకాంత్, నాయకులు భాను, బాలు, ప్రశాంత్, రాముగౌడ్, నరేష్, హరీష్ పాల్గొన్నారు.



అట్టాహాసంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల దృశ్యం

## యువత క్రీస్తు మార్గంలో నడువాలి

### డిఎస్ విజయరత్నం

**మొయినాబాద్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** అట్టాహసంగా మొయినాబాద్ జిల్లా మెథోడిస్ట్ యూత్ ఫెలోషిప్ అధ్యక్షుడు బోడ రాహుల్ అధ్యక్షతన ఘణంగా క్రిస్మస్ యూత్ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మొయినాబాద్ మెథోడిస్ట్ జిల్లా అధికారి రెవ.బి. విజయరత్న హజరయ్యారు. మెథోడిస్ట్ జిల్లా తరుపున క్రిస్మస్ క్యారల్స్ సంగీత పోటీలను నిర్వహించారు, వివిధ గ్రామాల మెథోడిస్ట్ చర్చీల నుండి యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డిఎస్ ప్రార్దనతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు, చిన్నమంగళారం పాస్టర్ రెవ.జాన్ బి. బ్యేనోని, పాస్టర్ జోయల్ ఇమ్మానియేల్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నడిపించారు, డిఎస్ క్రిస్మస్ పండుగ వేడుకల గూర్చి వచ్చిన యువతి యువకులను ఉద్దేశించి వాక్యబోధన చేస్తు యవనకాలంలో క్రీస్తు కాడి మోయాలని, యవన వయస్సులో క్రీస్తును అంగీకరించి లోక సంబందమైన కార్యక్రమాలను విడిచి క్రీస్తు మార్గంలో నడువాలని అన్నారు. దేవుని ప్రేమ కలిగి ఉంటే జీవితంలో మీ యొక్క వృత్తులను సక్రమంగా నిర్వహిచి మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. క్రిస్మస్ అంటే సంబరాలు కాదని మీ జివితంలో గత క్రిస్మస్ పండుగ నుండి నేటికి నీ జీవితంలో క్రొత్త వెలుగు వచ్చిందాలేదా మీరు మీ జీవితాలను ఎంతమేరకు క్రీస్తు పట్ల భయం, భక్తి కలిగి మీ నడవడికను ఏ మేరకు మార్చుకున్నారో పరీక్షించుకోవాలన్నారు. క్రీస్తును అంగీకరించి వారు వారి యవనంలో ఉన్నటువంటి దురాలువాటులను వదిలి, తమ తోటివారితో క్రీస్తు ప్రేమ కలిగి అందరితో ప్రేమ పూర్వకంగా మెలుగాలన్నారు. యవనంలో నిబ్బరంగా క్రీస్తు ప్రేమలో కోనసాగితో జీవితంలో మంచి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, క్రిస్మస్ అంటేనే మానవాళికి బహుమతి అని మన వద్ద ఉన్నదాంట్లో ఎంతో కోంత ఇతరులకు సహయం చేయాలన్నారు, క్రిస్మస్ క్యారల్స్ పోటల పోటీల జడ్జీలుగా శ్రీహరి, వినేయ్,లు వ్యవహరించారు. మొదటి బహుమతి నార్సింగి మెథోడిస్ట్ చర్చ్, రెండోవ బహుమతి శ్రీరామ్‌నగర్ మెథోడిస్ట్ చర్చ్, మూడవ బహుమతి కోల్లూర్ మెథోడిస్ట్ చర్చ్ యూత్‌వారు విజేతలుగా నిలిచారు, ఈ కార్యక్రమానికి భోజనవ ఏర్పాట్లు వట్టినాగులపల్లి మెథోడిస్ట్ చర్చ్ ఈ, చిరంజీవి, పెద్దమంగళారం మెథోడిస్ట్ చర్చ్ బ్యెంజమేన్, మొయినాబాద్ యుత్, వివిధ గ్రామాల యువకులు ఆర్దికంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు లాజర్, రత్నం, మొయినాబాద్ జిల్లా యూత్ సెక్రెటరి సోమిత్, అడ్వసైర్‌లు, చిరంజీవి, కె.శ్రీకాంత్, చేవెళ్ల ప్రభుచరణ్, లింగాల ప్రశాంత్, కె. శ్రీధర్, రవిస్యామ్‌లు, టి.వికాస్ లు ప్రత్యేకంగా బాధ్యతలు నిర్వహించారు. నందు, వినోధ్, జాన్, రోహిత్, సన్నీ వివిధ గ్రామాల యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## చట్టసభల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు 85 శాతం రిజర్వేషన్లు

### కౌన్సిలర్ బాలగోని డిమాండ్



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న కౌన్సిలర్ వెంకటేశ్‌గౌడ్, పిబిఐ సమన్వయకర్త అరుణ్‌కుమార్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంతోనే బడుగు, బలహీనవర్గాలకు చట్టసభల్లో పదవులు లభిస్తున్నాయని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగౌని వెంకటేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 87వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగౌని వెంకటేశ్‌గౌడ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. మేడ్చల్ జిల్లా ప్రబుద్ధభారత్ సంస్థ సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార యక్రమంలో కౌన్సిలర్ వెంకటేశ్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర ప్రభుత్వం చట్టసభలో ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీలకు 85 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కౌన్సిలర్ బాలగౌని డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ధృడమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన అంబేద్కర్ ఆశయాల సాధనలకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం భరత్ సూక్తి చెబుతూ స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండి, బానిస భావాలు కల్గిన వ్యక్తి కన్నా స్వతంత్ర భావాలున్న బానిస వేయిరెట్లు మేలు అని అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మీసాల మల్లేశ్, పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మీసాల రాజేశ్‌కుమార్, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహిముద్దిన్, నాయకులు బొడ్డు నర్సింగ్‌రావు, వై.వెంకటేశ్వరరావు, పి.రూపేష్‌కుమార్, టి.అంజయ్య, బి.గణేశ్‌గౌడ్, బోడ కిరణ్‌కుమార్, కొలకలూరి నవీన్‌కుమార్, కె.సాగర్, వినయ్, శ్రీశైలం, బాబా, కిరణ్, మల్లేశం, అనిల్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో రహదారికి బీటీతో మరమ్మత్తు పనులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో రోడ్ల అభివృద్ధికి తగిన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి ప్రధాన రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు రహదారిపై బీటీ వేయించి మరమ్మత్తులు చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రహదారి బీటీ పనులను పర్యవేక్షించారు. పట్టణంలోని పాత జాతీయ రహదారితో పాటు ఎదులాబాద్ రోడ్డు, పలు చోట్ల గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. దీంతో రోడ్ల మరమ్మత్తు చేయాలని మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసి నిధులు విడుదల చేసింది. ఈమేరకు అంబేద్కర్ చౌరస్తాలో పాటు పలు చోట్ల బీటీ వేయించి పనులు చేశారు. కొండాపూర్‌రోడ్డు, ఎన్ఎఫ్‌సీనగర్‌రోడ్డు, కరీంగూడరోడ్డుకు కూడా మరమ్మత్తు పనులు చేయనున్నట్లు ఆమె తెలిపారు. మంత్రి మల్లారెడ్డి, కౌన్సిలర్లు, అధికారుల సహకారంతో మున్సిపల్‌లోని అన్ని కొత్తగా బీటీ రోడ్లు వేసేందుకు కృషి చేస్తున్నామని ఆమె చెప్పారు. రోడ్డు పనులు నాణ్యతతో ఉండాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. కౌన్సిలర్ షేక్ జహంగీర్, మాజీ వార్డుసభ్యులు ఎండి. రహిముద్దిన్, వర్క్ఇన్‌స్పెక్టర్ రాకుష్, కార్మికులు ఉన్నారు.



రహదారిపై బిటి పనులు చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని

## కార్వాన్‌లో టీడీపీ బలోపేతానికి కృషి

### నియోజకవర్గ సీనియర్ నాయకులు ఏ.ఎస్.రావు

మెహిదీపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఏ.ఎస్.రావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార పార్టీకి చెందిన నాయకులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్ బాలాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి టీఆర్ఎస్ పార్టీని, బీఆర్ఎస్‌గా మారుస్తున్నా అంటూ కొత్త డ్రామాలకు తెరలేపారని ఎద్దేవ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహానగరాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో మహానగరం అన్నిరంగాలలో వెనకబడిందన్నారు. మతతత్వపార్టీ అయిన మజ్లిస్ పార్టీతో అంటకాగి రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తుగ్లక్ పాలనను గద్దెదించే సత్తా ఒక్క టీడీపీకే ఉందన్నారు. టీ టీడీపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కాసాని జ్ఞానేశ్వర్ సారధ్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని ప్రభుత్వ, దేవాదాయ భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలోని కొన్ని పార్టీలకు చెందిన నాయకులు కుమ్మక్కై భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కార్వాన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు మహ్మద్ అహ్మద్ షరీఫ్, అహ్మద్ అలీషాలు ఉన్నారు.

## కొరివి క్రిష్ణ స్వామి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : మంత్రి మల్లారెడ్డి


మాజీ మేయర్ కొరవి క్రిష్ణ స్వామి 55వ వర్ధంతి గోడపత్రికను విష్కరిస్తున్న మంత్రి మల్లారెడ్డి, చైర్మన్ పిట్లనాగేశ్ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 11 ప్రభాతవార్త: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన కొరివిక్రిష్ణ స్వామి ఆశయాలను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక మంత్రి సి.హెచ్.మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎం.సి.హెచ్.తొలి మేయర్ కొరివి క్రిష్ణ స్వామి 55వ వర్ధంతి వేడుకలు ఈ నెల 19వ తేదీన హైదరాబాద్‌లో బారీ ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా కొరవి క్రిష్ణ స్వామి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నాగేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జింఖల వేణుగోపాల్ ముదిరాజ్, నాయకులు శ్రీనివాస్, పోలీస్‌పటేల్ నాగేశ్, యాదగిరి ముదిరాజ్, మహేశ్ ముదిరాజ్, సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి తోడు దొంగలే: వడ్లమూరి ఆరోపణ

సైఫాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆర్ఎస్ఎస్, బిజెపి వదిలిన మరోక మనువాద భాణమని దోందు దోందేనని, వీరంతా క్రిమినల్ మాఫీయా దోపిడీ, ప్రజా వ్యతిరేక పార్టీలేనని నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్ వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపిం చారు. బిఆర్ఎస్ అనేది ప్రజలకు రాజకీయ ప్రత్యామ్నాయం కాదని ఇది ఆర్ఎస్ఎస్‌కు తోక పార్టీయేనని ఇది మరోక రాజకీయ రూపమన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీని వాడుకొని వదిలేసిన ఆర్ఎస్ఎస్ ఇప్పుడు బిఆర్ఎస్‌ను రాజకీయ వేదిక మీదకు తీసుకువచ్చిందని ఆరోపించారు. ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం, స్వయం పాలన అకాంక్షతో అవిర్భవించిన టిఆర్ఎస్‌ను రద్దు చేయడం నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ నినాదాన్ని కెసిఆర్ ధ్వంసం చేశారని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవ రాష్ట్ర సాధన కోసం 1200 మంది అమాయక అమర వీరుల త్యాగాలను కెసిఆర్ తీవ్రంగా అవమానించారన్నారు. ద్రావిడ దక్షిణ భారత రాష్ట్రాలలో ప్రజాస్వా మిక, లౌకిక, సోషలిస్టు పునాదులుగల దళిత బహుజన రాజకీయ నాయకత్వాన్ని ఎదగనీయకుండా ఆర్ఎస్ఎస్, బిజెపి, కెసిఆర్ బిఆర్ఎస్ పేరుతో భారీ రాజకీయ కుట్రకు పాల్పడ్డారని ఆయన ధ్వజమెత్తారు. ఈ దోపిడి వర్గాల రాజకీయ ఎత్తుగడలను ప్రతిఘటించకపోతే నిమ్మజాతులకు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. దేశంలో బిజెపి, బిఆర్ఎస్, ఎన్‌డిఎ వల్ల ప్రజలకు ఒరిగేది ఏమిలేదని స్పష్టం చేశారు. ఈసమావేశంలో కూటమి జాతీయ చీఫ్ అడ్వయిర్ డా.వి.ఎల్.రాజు, మీడియా సెల్ జాతీయ కన్వీనర్ సి.హెచ్.శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ


లాలాపేట్‌లో మహాపడిపూజలో పాల్గొన్న అయ్యప్పస్వాములు

తార్నాక, డిసెంబర్ 11 ప్రభాతవార్త: లాలాపేట్‌లో మల్లికార్జున్ గురుస్వామి, రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమానికి వందలాది మంది అయ్యప్ప స్వాములు, స్థానికులు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి భజనలతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గణేష్ యాదవ్ గురుస్వామి, లక్ష్మణ్, రమేష్ స్వామి, శివ, సాయి యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న అమానుల్లాఖాన్

సైఫాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త: గత ఎనిమిళ్ళ కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిం చడంలో ఘోరంగా విఫలం చెందిందని తెలంగాణ ఆటో డ్రైవర్ల జెఏసి ఆరోపించింది. ఇప్పకికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల డిమాండ్లను అమలు చేసి న్యాయం చేయాలని జెఏసి డిమాండ్ చేసింది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని జెఏసి కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ హెచ్చరించారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమానుల్లాఖాన్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో రైతుల తరువాత రెండోవ స్థానంలో రవాణా కార్మికుల పాత్ర ఉందని అందువల్ల తాము బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను అభినందిస్తున్నామని కార్మికుల సంక్షేమం కోసం 'కార్మిక బంధు' పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కొత్త ఆటోలు బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నదని దీన్ని నివారించాలని, 20 వేల ఆటోలకు కొత్తగా పర్మిట్లు ఇవ్వాలని, నగరం బయట జిల్లాల్లో రిజిస్టర్ అయిన వేలాది ఆటోలు నగరంలో విచ్చలవిడిగా తిరుగుతున్నాయని వాటిని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో ఫైనాన్సర్ల దోపిడిని అరికట్టాలని, తగిన మార్గదర్శకాలను ప్రభుత్వం రూపొందించాలని, ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసులు వేదింపులు అరికట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఈగ వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త: తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికలు ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగాయి. తెలంగాణ పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ యాదగిరి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ఈగ వెంకటేశ్వర్లు(హనుమకొండ) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తిరందాసు యాదగిరి(హైదరాబాద్), సహాధ్యక్షులుగా ఎనగండ్ల రాహుల్‌కుమార్(మంచిర్యాల), ఉపాధ్యక్షులుగా గుండు శ్రీనివాస్(హైదరాబాద్), సామల ఉపేందర్(పెద్దపల్లి), ఇప్పకాయల విష్ణుమూర్తి(హైదరాబాద్), లోకం రఘురాజ్ (నిజామాబాద్), పిట్ట ఉమాదేవి(జయశంకర్ భూపాలపల్లి), చింతకింది సుజాత(హైదరాబాద్), కోశాధికారిగా లకుం నవీన్‌రాజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఏలే బాలకృష్ణ (భద్రాద్రి కొత్తగూడెం), ఆడెపు మల్లికార్జున్(హైదరాబాద్), కడవేరు లక్ష్మిపతి రాజు(నిజామాబాద్), డాక్టర్ ఎన్.శ్రీనివాస్(మెదక్), కొండబత్తుల రాజమౌళి(వరంగల్), కార్యనిర్వాహక కార్యదర్శులుగా మామిడాల రవికుమార్(మెదక్), చిలుక శ్రీనివాస్(వరంగల్), ప్రచార కార్యదర్శిగా వడ్డకొండ వెంకటరావును ఎన్నికైనవారిలో ఉన్నారు. కార్యవర్గసభ్యులుగా ఎ.రాజేందర్, తాటిపాముల దత్తాద్రి, నోముల చంద్రశేఖర్, జి.శ్రీనివాస్, మెందు మృత్యుంజయం, కేమ జగదీశ్వర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కొండ యాదగిరి వివరించారు.

## మౌలిక సదుపాయల కల్పనకు కృషి

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్, ఇతర పార్టీ శ్రేణులు

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం అమీర్‌పేట డివిజన్ ఎస్ఆర్ నగర్ ఈడబ్ల్యూఎస్, ఎస్ఆర్‌టి కాలనీ వాసులు కాలనీకి సంబంధించిన సమస్యలు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అమీర్‌పేట డివిజన్ మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంత రావులతో పాటు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, అసోసియేషన్ సభ్యులు, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని వారికి సానుకూలంగా స్పందించారు. ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించడమే ప్రభుత్వం ధ్యేయమని అన్నారు.

## హెల్త్ క్యాంప్‌లు సద్వినియోగం చేసుకోవాలి


హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న ప్రముఖులు

హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని కురుమ బస్తీలోని గాంధీ నైట్ స్కూల్, గాంధీ నైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రావుల సుధాకర్, కల్పేటి శ్రీధర్‌ల సహాకారంతో ప్రతిమ హాస్పటల్ ఆదివారం నాడిక్కడ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంభుల శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలంతా హెల్త్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో రావుల సాయి, చంద్రకాంత్, సాయిరాం, సాయి, పిసిసి అంబర్‌పేట కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ కూడా పాల్గొన్నారు.

## సంఘీభావ సంఘం కార్యకలాపాలు పెంచాలి

### సంఘం మహాసభ తీర్మాణం



ప్రసంగిస్తున్న అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.సుధాకర్

చిక్కడపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త: అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం కార్యకలాపాలు పెంచాల్సిన అవసరం ఉందని ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన హైదరాబాద్ జిల్లా మహాసభ స్పష్టం చేసింది. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, ఎ.రామ్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి అతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డి.సుధాకర్, సంఘం నాయకుడు తిప్పర్తి యాదయ్య, రాకేశ్, వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి.సింగ్, రాజేందర్, నవీన్, మజీద్, ఉపాధ్యక్షులుగా ఎస్.నాగభూషణం, రామచంద్రారెడ్డి, డాక్టర్ సింహారాజు, ప్రధాన కార్యదర్శులుగా ఎ.రామ్‌రాజ్, జి.నాగేశ్వరరావు, బాలయ్య, మంజరి, కార్యదర్శులుగా చెన్నయ్య, జెకె.శ్రీనివాస్, సూర్యప్రకాశ్, సి.యాకాస్వామి, రాకేశ్‌సింగ్, కోశాధికారిగా బి.వెంకటస్వామి, శృతి జావీద్, కార్యవర్గసభ్యులుగా శ్రీధర్‌బాబు, భాస్కర్‌రాజు, బాలమురళీ, మల్లేష్, ముత్యాలు, రాజేశ్, టి.గోపాల్, జావీద్, రాము యాదవ్, గోవింద్, మల్లికార్జున్, పావనీలు నూతనంగా ఎన్నికైనవారిలో ఉన్నారు.

## డా. సంగనభట్లకు తెలుగుభాషా వికాస పురస్కారం


తెలుగుభాషా వికాస పురస్కారంతో నర్సయ్యను సత్కరిస్తున్న గౌరీశంకర్, ఉడయవర్లు, శంకరరావు

నాంపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త : శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం వ్యవస్థాపక కార్యదర్శి, వితరణశీలి రావిచెట్టు రంగారావు 146వ జయంతిని పురస్కరించుకొని భాషానిలయంలోని రావిచెట్టు రంగారావు సభామందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సుప్రసిద్ధ వ్యాకరణవేత్త, పరిశోధకుడు డా. సంగనభట్ల నర్సయ్యకు రావిచెట్టు రంగారావు తెలుగు భాషావికాస పురస్కారాన్ని ప్రదానం చేశారు. తెలుగు భాషానిలయం అధ్యక్షుడు నూతి శంకరరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డా. టి.గౌరీశంకర్ ఆత్మీయ అతిథులు కె.చంద్రప్రకాశరావు, టి.ఉడయవర్లు తదితరులతో కలిసి డా. సంగనభట్ల నర్సయ్యను ఘనంగా సత్కరించి రావిచెట్టు రంగారావు తెలుగు భాషా వికాస పురస్కారాన్ని ప్రదానం చేసి సృజనాత్మక సాహిత్యాన్ని సృషించిన డా. సంగనభట్ల తెలంగాణలో గొప్ప సాహితీవేత్తల్లో ఒకరని, తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి ఆయన చేసిన నిరంతర సేవ ఎనలేనిదని, ఆయనకు రంగారావు తెలుగు భాషావికాస పురస్కారమివ్వడం ఎంతో సమంజసంగా ఉందన్నారు. తన స్పందనలో పురస్కార స్వీకర్త డా. ఎస్.నర్సయ్య తెలుగు భాషానిలయంలోని గ్రంథాలన్నింటినీ డిజిటలైజేషన్ చేయాల్సిన అవసరముందని అన్నారు.

## ఐటీ ఈడీ సీబీఐలకు భయపడేదిలేదు

### తెలంగాణ షిప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్

మెహిదీపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ఐటీ ఈడీ సీబీఐల ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను గెలుచుకోలేరని, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో బెదిరింపులకు పాల్పడితే బయపడేది లేదని తెలంగాణ షిప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల కొరకు నాడు టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు దేశ ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుండడంతో ప్రతిపక్ష పార్టీల నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. రాష్ట్ర అమలవుతున్న పథకాలను దేశంలో అమలైతే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి పుట్టగతులుండవనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఐటీ, ఈడీ, సీబీఐలతో పిరికిపంద చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. రాజ్యాంగంపై తమకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. రాజ్యాంగం ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను ఉద్యమ సమయంలో జాగృతి ద్వారా ప్రపంచానికి పరిచం చేసిన మహిళను మానసికంగా వేధించడం మానుకోవాలన్నారు. తెలంగాణ మహిళా సోదరీమణులంతా ఏకమై, మహిళల పట్ల గౌరవం లేని బీజేపీకి ఓటు ద్వారా త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణి


పేదలకు క్రిస్మస్ కానుకులు పంపిణి చేస్తున్న కాలేరు, దూసరి

హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:గోల్నాక డివిజన్‌లోని అన్నపూర్ణ నగర్ బేత్ గాస్పెన్స్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాల్లో అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ దూసరిలావణ్యశ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు నిరుపేదలకు క్రిస్మస్ కానుకులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వరకుమార్, సీనియర్ పాస్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సైన్సు ప్రదర్శనకు ఎంపికైన అంధ విద్యార్థి


జాతీయ స్థాయి సైన్సు ప్రదర్శనకు ఎంపికైన అంధ విద్యార్థి నాగేందర్‌కు అవార్డు సర్టిఫికేట్‌ను ప్రధానం చేస్తున్న విద్యాశాఖాధికారులు

చార్మినార్,డిసెంబరు 11 ప్రభాతవార్త : హైదరాబాద్ నగరంలోని బేగంపేట్ దేవనార్ అంధుల పైానర్యాకల్‌లో చదువుచున్న పదివ తరగతి అంధ విద్యార్థి నాగేందర్ 30వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్సు ఎగ్జిబిషన్‌కు ఎంపిక అయ్యారు.రంగారెడ్డి జిల్లాలో ఆదివారం రాష్ట్ర స్థాయిలో జరిగిన సైన్సు ప్రదర్శనలో నాగేందర్ అంధుల పాఠశాల తరుపున ఎగ్జిబిట్‌ను ప్రదర్శించాడు. న్యాయ నిర్ణేతలు అంధుల పాఠశాల తరపును నాగేందర్‌ను అహ్మాద్‌బాద్‌లో జనవరి నెల 27 నుంచి 31 వ తేదీ వరకు జరగనున్న 30వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్సు కాంగ్రెస్ ప్రదర్శనకు ఎంపిక చేశారు.కాగా నాగేందర్‌ను నాగపూర్‌లో వచ్చే సంవత్సరం జనవరి నెల 3వ తేదీన జరిగే ఇండియన్ సైన్సు కాంగ్రెస్ ప్రదర్శనకు కూడ ఎంపిక చేశారని హైదరాబాద్ జిల్లా సైన్సు అధికారి సి.ధర్మేంద్రరావు తెలిపారు.జాతీయ స్థాయి సైన్సు ప్రదర్శనకు ఎంపికైన అంధ విద్యార్థి నాగేందర్‌కు టిఎస్ టాస్క్ మెంబర్ కార్యదర్శి నగేష్,జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్,రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుచీందర్, హైదరాబాద్ జిల్లా సైన్సు అధికారి సి.ధర్మేంద్రరావులు కలిసి అవార్డుతో పాటు సర్టిఫికెట్‌ను అంద చేశారు.రెండు జాతీయ స్థాయి సైన్సు ప్రదర్శనలకు అంధ విద్యార్థి నాగేందర్ ఎంపిక కావటం పట్ల హైదరాబాద్ జిల్లా సైన్సు అధికారి ధర్మేంద్రరావు,గైడ్ టీచర్ యాదగిరితో పాటు పలువురు విద్యాఖాధికారులు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


వైద్య శిబిరంలో పాల్గొన్న యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 11, ప్రభాతవార్త : జీవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం రోజు ఆల్విన్‌కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ, దత్తాత్రేయ కాలనీ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని జీవై ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జీ గజ్జల యోగానంద్ తెలిపారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతాల్లో దోమల ఎక్కువగా ఉంటాయన్నారు. చలీ తీవ్రత రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిందని, చలి నుండి రక్షణ కొరకు వెచ్చని ఉన్ని దుస్తులు ధరించాలన్నారు. పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు బిజెపి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ప్రాప్తిస్తుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరా ల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మీ కుటుంబాల్లో, బంధువుల్లో ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణిభూషణ్, శంకర్, మంజుల, రవిరాజువీరేశం, శరణప్ప, కరుణాకర్‌రెడ్డి, రఘునాథం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం


గాయత్రినగర్ చౌరస్తాలో ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. ఆదివారం గాయత్రినగర్ చౌరస్తా మహాత్మాగాంధీ సెంటర్‌లో సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిభిరంలో డివిజన్ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ పాల్గొన్నారు. చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వివిధ రకాల వైద్య సేవలను అందుకున్నారు. ఉచితంగా మందులను పంపినీ చేశారు. ఈకార్యక్రమంలో మ్యాగ్నస్ డయాగ్నోస్టిక్ సెంటర్ మానేజింగ్ డైరెక్టర్ సింగం శ్రీనివాసరావు, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, పాతూరి శ్రీనువాసరావు, విఠల్‌రెడ్డి, సుదర్శన్‌రావు, శ్రీనువాస్ గుప్త, సంజీవ, రమణాచారి, రాజశేఖర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు

నాంపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ సమీపంలో కొలువైన అతిపురాతన అత్యంత మహాన్విత శ్రీ సంగేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో ధనుర్మాస మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈ నెల డిసెంబరు 16 శుక్రవారం నుండి జనవరి 14 2023 శనివారం సూర్యుడు ధనుస్సులో ప్రవేశించింది మొదలు మకర సంక్రాంతితో వచ్చే ఉత్తరాయణ పుణ్యకాలం వరకు నెలరోజులపాటు ఎంతో పవిత్రమైన ధనుర్మాస వ్రతం శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత వైభవంగా శ్రీ పాంచరాత్రాగ మానుసారంగా వైష్ణవ సంప్రదాయం ప్రకారం ధనుర్మాస (తిరుప్పావై) మహోత్సవాల్లో భాగంగా జరుపనున్నారు. ఈ ధనుర్మాస విశేష కైంకర్యాలు (పూజలు) 16 శుక్రవారం ఉదయం 10.30గంటలకు తిరుప్పావై ప్రబంధ సేవాకాలం, ప్రథమ పాశురముతో ప్రారంభమవుతుం దని; 20 మంగళవారం ఉదయం 9లకు లక్ష తులసీ అర్చన; 26 సోమవారం ఉదయం 9.30లకు శ్రవణా నక్షత్రంలో శ్రీవారి కళ్యాణం; జనవరి 2 , 2023 సోమవారం ఉదయం 3గంటలకు వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి శ్రీవారి అభిషేకం, తదుపరి అలంకారం, విశేష పుష్పాలంకరణ, వైకుంఠ రంగనాథుడి అలంకారం, ఉత్తరద్వార దర్శనం, వెండి పుష్పా ర్చనలు; 8 ఆదివారం రాత్రి 7లకు దీపోత్సవం; 11 బుధవారం ఉదయం 7లకు కూడారై ఉత్సవం; 14 శనివారం రాత్రి 7లకు గోదాకళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు ప్రతీరోజూ సాయంత్రం 5లకు విష్ణు సహస్ర నామ పారాయణం పూజా కార్యక్రమాలు నిర్వహించబడుతాయని, భక్తులు అధికసంఖ్యలో ఆయా పూజా కార్యక్రమాల్లో పాల్గొని విజయవం తం చేసి స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ భక్తులను కోరింది.

## అవగాహనే అఘాయిత్యాల నుంచి రక్షణ కల్పిస్తుంది


హైదర్షాకోట్‌లోని ఎస్ఎంపి పాఠశాలలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాల నుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నార్సింగి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : బాలికలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఇలాంటి ఘటనల పట్ల మన బిడ్డలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు, గురువులు తీసుకోవాలని ఎస్ఎంపి పాఠశాల చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ హైదర్షాకోట్‌లో ఉన్న ఎస్ఎంపి పాఠశాలలో సమాజంలో పెరుగుతున్న అఘాయిత్యాలపై చిన్నారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పెరుగతున్న టెక్నాలజీతో పాటే విష సంస్కృతి కూడా వేగంగా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అలాగే చెడు కూడా ఉందని తెలిపారు. హంస పాల నుంచి నీటిని వేరు చేసి కేవలం పాలు తీసుకున్న విధంగానే బాలికలు సైతం మనకు అవసరమైన, మేలు చేసే అంశాలను తెలుసుకొని అనవసరమైన వాటిని పట్టించుకోకూడద న్నారు. యుక్త వయసులోకి వస్తున్న బాలికల పట్ల తల్లిదండ్రులు స్నేహితుల్లా మెలుగాలని, ప్రతీ విషయంను తమతో పంచుకునే స్వేచ్ఛను ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యులైనా, ఇతరులు ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, శరీరంపై చేయి వేసినా వెంటనే తల్లిదండ్రులకు బిడ్డలు తెలిపేలా స్నేహం నెరపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్ జేసుదాసు, అధ్యాపక బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలంతా కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

### ఎమ్మెల్యే ముఠాగోపాల్


గాంధీనగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, చిత్రంలో రాకేశ్‌కుమార్, జైసింహ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త: దేశప్రజలంతా కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, నేతలు ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, పిఎస్.శ్రీనివాస్, రవిశంకర్‌గుప్త, పున్న సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, ముచ్చకుర్తి ప్రభాకర్, జి.పరుశురామ్, జి.వెంకటేశ్, ఇస్త్రారి, విఠల్, పాశం రవి, షేక్ జహంగీర్, ఎంబి.కృష్ణ, గౌస్‌బాయ్, ఎం.దేవయ్య, శివసింహ, పోతుల శ్రీకాంత్, గడ్డమీది శ్రీనివాస్, పి.రాజ్‌కుమార్, హెచ్.హనుమంతు, అజయ్,ఎస్టీ.ప్రేమ్, మహిళా నాయకులు మాచర్ల పద్మజ, అరుణశ్రీ, తుడుంలక్ష్మి, పద్మాసూర్యప్రకాశ్, ముచ్చకుర్తి పద్మ, శివకుమారి, స్వరూప, సుధా, సత్య, సునీత తదితరులు పాల్గొన్నారు.



## మాండుస్ ఎఫెక్ట్..
# నగరంలో చిరుజల్లులు

- మూడురోజులపాటు కురిసే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 11, ప్రభాతవార్త: మాండుస్ తుఫాన్ ప్రభావంతో భాగ్య నగరంలో ముసురుపుపట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఓమోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచి ట్యాంక్‌బండ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, బషీర్‌బాగ్, నాంపల్లి, కోఠి, మలక్‌పేట్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్‌లతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. దీంతో వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు, బాటసారులు తడిసిపోయారు. అయితే మాండౌస్ తుఫాన్ ప్రభావంతో మరో మూడు రోజులపాటు తేలిక పాటినుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని.. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోలో గాలులు తూర్పు ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్నాయని వాతావరణకేంద్ర సంచాలకులు తెలిపారు. శనివారం ఉదయమే తీవ్ర వాయుగుండం బలహీనపడి..సాయంత్రం వాయుగుండగా.. ఆదివారం ఉందయం ఐదున్నర గంటలకు ఆల్పపీడనంగా మారిందన్నారు. ప్రస్తుతం ఈఅల్పపీడనం బలంగా ఉందన్నాని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ముదిరాజ్‌లను బీసీ ఏలుగా మార్చాలని మంత్రికి వినతి



ముదిరాజ్‌లను బీసీ డి నుంచి బిసి ఏలుగా మార్చాలని మంత్రి హరీష్‌రావ్‌కు వినతిపత్రం ఇస్తున్న మెపా రాష్ట్ర ప్రతినిధులు

నార్సింగి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్‌లను బిసి డి గ్రూప్ నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చాలని ముది రాజ్ ఎంప్లాయిస్ అండర్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ ముది రాజ్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావ్‌ను కలిసి తమ డిమాండ్ల ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, దేవేందర్‌లు మాట్లాడుతూ తరతరాలుగా నిరుపేద ముదిరాజ్‌లు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడి పోయారని, ఇలాంటి వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కోరినట్లు తెలిపారు. పేద ముదిరాజ్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశామన్నారు. మా న్యాయమైన డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మయ్యేలా చూస్తానని హామీనిచ్చారని వివరించారు. మంత్రి హరీష్‌రావ్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో వేణుమాదవ్, చంద్రశేఖర్, మధుసూదన్, రమణ, మహేందర్, రాజు తదితరులు ఉన్నారు.

## ఎస్‌బీఐ కొంపల్లి శాఖలో
# అగ్నిప్రమాదం




అగ్నిప్రమాదంతో ఎస్‌బిఐ బ్యాంకులో పొగలు వెలువడుతున్న దృశ్యం

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి పరిధిలోని ఎస్‌బీఐ బ్యాంకులో ఆదివారం ఉదయం 7గంటల సమయంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ విషయంపై స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులు,అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్‌లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని నిర్ధారణకు వచ్చారు.ఈ అగ్నిప్రమాదంలో ఫర్నిచర్, ఏసీలు, మిగతా వస్తువులు దగ్ధమవడంతో రూ.2లక్షల రూపాయల నష్టం జరిగింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నదుల ప్రత్యేకతపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త: మనదేశంలో 70శాతమంది ప్రజలు వ్యవసాయంపై జీవిస్తున్నారు. వ్యవసాయానికి అవసరమైన నీరు మనకు నదుల నుంచే వస్తాయి. అలాంటి నదులను మనం కలుషితం కాకుండా కాపాడుకోవాలి. పాడిపంటలు సస్యశ్యామలంగా ఏవిధంగా చేయాలో విద్యార్థులకు కళ్లకుకట్టినట్లు చూపించిన "జలం-సలిలం"నృత్య ప్రదర్శన అందర్నీఆకట్టుకుంది. ఈమేరకు ఆదివారం ది క్రీక్ ప్లానెట్ స్కూల్ -వీనస్ క్యాంపస్ ఆవరణలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ నేపథ్యంగా తీసుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత నాయుడు అతిథులతో కలిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి దీపప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కేంద్ర నేర పరిశోధన విభాగ అధికారిణి పెద్దారెడ్డి సీతారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైతిక విలువలను పెంపొందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ శీనయ్య, వైస్ చైర్మన్ పాండురం గాచారి, మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలి

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ప్రేమ, ఆత్మీయత అనురాగాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలని జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని రహ్మత్‌నగర్ ఎమ్‌జిఎన్ గ్రౌండ్‌లో హైదారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం పరిదిలోని దాదాపు 15వేలమంది ప్రజలు ఈక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని కులమతాలకు అతీతంగా పండుగలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.క్రిస్మస్ పండుగకు క్రిష్టియన్‌లకు బహుతులను రంజాన్ పండుగకు ముస్లిం పండుగలకు రంజాన్ పండుగకు సోఫా, బతుకమ్మ పండుగకు చీరలను అందజేశారని తెలిపారు. ఈక్రిస్మస్ వేడుకల్లో కనీవినీ ఎరుగని విధంగా ప్రతి ఒక్కరికి క్రిస్మస్ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎమ్‌సి జోనల్ కమీషనర్ శంకరయ్య, డిఎమ్‌సి రమేస్, స్థానిక కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, దేదిప్యరావు, సంగీత యాదవ్, విద్యాసాఘర్, ఏసుదాసు, నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు కోనేరు అజయ్, సంజీవ, మన్సూర్, సంతోష్, కృష్ణమోహన్, విజయ్‌సింహ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా
# బొల్లారం రాష్ట్రపతి నిలయం

శీతాకాల విడిదికి నగరానికి రానున్న దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము





అల్వాల్, డిసెంబరు 11 ప్రభాతవార్త: దేశ ప్రథమ పౌరురాలికి ఆతిథ్యం ఇచ్చేందుకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం ముస్తాబవుతోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదిలో భాగంగా డిసెంబరు 28 నుంచి 30వ తేదీ వరకు రెండు రోజులు పాటు ఇక్కడ బస చేయన్నారు. ప్రతి ఏదాడి శీతాకాంలో రాష్ట్రపతులు దక్షిణాది పర్యటనలో బాగంగా బొల్లారం నుంచే దేశ పరిపాలనా బాధ్యతలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్రపతి నగరంతో పాటుగా ఇతర రాష్ట్రాలకు అధికార పర్యటనలకు ఇక్కడి నుంచే వెళ్తారు. తన పర్యటనలు ముగించుకుని మరలా రాష్ట్రపతి ని నిలయానికి చేరుకుంటారు. ద్రౌపది ముర్ము మొదటిసారి రాష్ట్రపతి నిలయానికి వస్తున్నారు. దేశ మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నుంచి అందరు రాష్ట్రపతులు బొల్లారం నిలయంలో బస చేసిన వారే. సర్వేపల్లి రాధాక్రిష్ణ, జాకీర్ హుస్సేన్, వెంకటగిరి, నీలం సంజీవ్‌రెడ్డి, రామస్వామి వెంకట్రామన్, శంకర్‌దయాళ్ శర్మ, అబ్దుల్ కలాం, ప్రతిభాపాటిల్ ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతి నిలయంలో సేద తీరారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవనం తరువాత అదే స్థాయిలో ప్రతిష్టాత్మకమైన భవనం ఇదే. సిమ్లాలో రాష్ట్రపతి విడిది భవనం మరొకటి ఉంది. దక్షిణాది ప్రాంతం బొల్లారంలో మాత్రమే రాష్ట్రపతికి భవనం ఉండడం విశేషం. రెండు రోజులు పాటు దేశ పరిపాలన మొత్తం ఇక్కడి నుంచే కొనసాగనున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదిక వసతులు కల్పించడంలో వివిధ విభాగాల అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది. జీహెచ్ఎంసీ, కంటోన్మెంట్ విభాగాలుతో పాటుగా పోలీసు, విద్యుత్, జలమండలి సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. భవనం చుట్టూ రక్షణ విభాగాలకు తోడు దట్టమైన చెట్లు చేమలు ఉండడంతో పాములు బెడద అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో పాములు పట్టే వ్యక్తులతో పరిసరాలను జల్లెడ పడుతున్నారు. భద్రతా పరంగా ఇప్పటికే నగర పోలీసులు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది. రాష్ట్రపతి బస చేసే అన్ని రోజులు రక్షణ బాధ్యతలను స్థానిక పోలీసు యంత్రాంగం చేపడుతుంది.

**రాష్ట్రపతి నిలయం నేపథ్యం..** 1805లో అప్పటి బ్రిటీష్ అధికారులు నిర్మించిన ఈ భవనం వైస్రాయ్ అతిథి గృహంగా పిలిచేవారు. దీనికి అనుకుని తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా ప్రధాన కార్యాలయం ఉండడంతో అక్కడికి వచ్చే అధికారులు వైస్రాయల్ అతిథి గృహంలో నివసించే వారు. స్వాతంత్ర్యం అనంతరం 1950లో ఈ భవనాన్ని భారత ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవడంతో రాష్ట్రపతి నిలయంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. రాష్ట్రపతి నిలయం 76 ఎకరాలులో విస్తరించి ఉంటుంది. మొత్తం భవనంలో 20 గదులు ఉన్నాయి. భవనం వెలుపల 20 గదులు రాష్ట్రపతి సిబ్బంది కోసం ఉంటాయి. మొదటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ నుంచి దక్షిణాది పర్యటన ప్రారంభమైంది. జులై, ఆగస్టు లేదా డిసెంబరు, జనవరి నెలల్లో రాష్ట్రపతులు ఇక్కడ పర్యటిస్తారు.

**శత్రుదుర్భేధ్యం..**
రాష్ట్రపతి భవనం పరిసరాలు పూర్తిగా రక్షణ విభాగాలు కొలువు తీరి ఉన్నాయి. ఒక పక్క తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా ప్రధాన కార్యాలయం మరోవైపు ఎంసిఇఎంఇ, ఇఎంఇ, సిడిఎం తదితర ప్రతిష్టాత్మకమైన రక్షణ స్థావరాలు కవచాలుగా ఉంటాయి. చీమ చిటుక్కుమన్నా సైనికులు అప్రమత్తత ఇక్కడ సర్వసాధారణం. సాధారణ రోజులలో సామాన్య ప్రజానీకం రాకపోకలపై నిషేధాజ్ఞలు ఉంటాయి. సైనిక దళాలకు చెందిన సిబ్బంది వారి కుటుంబాలు రాకపోకలపై మాత్రమే అనుమతి ఉంటుంది. రాష్ట్రపతి ఉన్న రోజులులో సాధారణ పౌరులు రాకపోకలపై ఆంక్షలు ఉంటాయి.

## కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో
# ఘనంగా మహాపడి పూజ



పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న జి.కిషన్‌రెడ్డి, విజయశాంతి

సైఫాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త: నారాయణ గూడ లోని కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళ శాలలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం ఉదయం శ్రీస్వామి అయప్ప మహాపడిపూజ కార్యక్రమం కన్నుల పండగా ఘనంగా జరిగింది. శాస్త్రోక్తంగా జరిగిన ఈ మహాపడి పూజా కార్యక్ర మంలో వేలాది మంది అయ్యప్పలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అయ్యప్పలు, భక్తులు పెద్ద ఎత్తున భక్తి గీతాలను ఆలపించారు. భజనలు చేపట్టారు. అనంతరం అయ్యప్పలకు బిక్ష, భక్తులకు (ప్రసాదం) పంపిణి, అన్నదానం జరిగింది. ఈ పూజలలో కిషన్‌రెడ్డితోపాటు ఆయన సతీమణి కావ్యారెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, ఎమె మ్మెల్యే ముఠా గోపాల్, బిజెపి నేతలు విజయశాంతి, ఇంద్రసేనారెడ్డి, చింతల రామచం ద్రారెడ్డి, వివేక్ వెంకటస్వామి, గీతామూర్తి, రామచంద్రారావు, పొంగులేటి సుధా కర్‌రెడ్డి, రామన్‌గౌడ్, కార్పోరేటర్లు గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్, పద్మా వెంకట్‌రెడ్డి, అమృత, దేవర కరుణాకర్‌రెడ్డి పెద్దఎత్తున పాల్గొన్నారు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్‌అయి బిజెపిలో చేరిన మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డికూడా పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



చాకలి ఐలమ్మ విగ్రావావిష్కరణలో పాల్గొన్న కార్పోరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 11, ప్రభాత వార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి గ్రామంలో గల ఈస్ట్ కమాన్ వద్ద కూకట్‌పల్లి రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వివేకానందనగర్ డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, మాజీ కార్పోరేటర్ రంగారావులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను కొనియాడుతూ ప్రతి ఒక్కరూ ముఖ్యంగా స్త్రీలు అన్యాయాన్ని ఎదుర్కొనటానికి ఐలమ్మని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రజక సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోల్కొండ సాహిత్య ఉత్సవాలు



కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

చార్మినార్, డిసెంబరు 11 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చార్‌కమాన్‌లోని అగర్వాల్ కళాశాలలో 75వ స్వాతంత్ర్య అమృత మహోత్సవాలలో భాగంగా భాగ్య నగర్ ఆదివారం సమాచార భారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోల్కొండ సాహిత్య ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.తెలంగాణ లోని పలు ప్రాంతాలకు చెందిన ప్రముఖులు, రచయితలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్.ఆనంద్ వర్మ,డాక్టర్ వంశీ తిలక్, డాక్టర్.ప్రశాంత్‌లు స్వాతంత్ర్య సంగ్రామం,హైదరాబాద్ నగరం విముక్తి,రజా కార్ల సమయంలో జరిగిన సంఘటనలు గురించి విపులంగా వివరించారు. గోల్కొండ సాహిత్య ఉత్సవాలు సందర్భంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు,షోయబు ల్లాఖాన్, డాక్టర్.బూర్గుల రామక్రిష్ణ, కుమరం భీమం, టంగుటూరి ప్రకాశం పంతులు,కవయిత్రి సరోజినీ నాయుడు, ఆచార్య ఎన్‌జి రంగా,మాజీ ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావు,స్వాతంత్ర సమర యో ధులు వావిలాల గోపాలక్రిష్ణయ్య,దుర్గాభాయి దేశ్ ముఖ్, సురవరం ప్రతాప్‌రెడ్డి,పట్టాభి సాతారామయ్య, కాటం లక్ష్మీ నారాయణతో పాటు పలువురు దేశ భక్తులకు సంబంధించిన చిత్రాలు,వారి జీవిత విశేషాలు తెలియజేసే ఫోటోలను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. గోల్కొండ సాహిత్య ఉత్సవాలు సందర్భంగా ప్రత్యేకంగా పలు రకాల హిందీ పుస్తకాలు,హైదరాబాద్ నగర విముక్తికి కవులు రాసిన పుస్తకాలను విక్రయించారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా విద్యార్దులు ప్రదర్శించిన నాటకాలు ఎంతోగానో ఆకట్టుకు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ యుజిసి సభ్యులు,సమాచార భారతి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.గోపాల్ రెడ్డి,ప్రొఫెసర్ జి.గోపాలరావు,పాతబస్తీకి చెందిన ఫంకజ్ కుమార్ అగర్వాల్, పారసాని వెంకటేష్ పాల్గొన్నారు.

# 13న ఛలో ఢిల్లీ.. పార్లమెంట్ ముట్టడి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి : ఆర్.కృష్ణయ్య



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ సంఘాల నాయకులు

హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త: జనాభా దామషా ప్రకారం 27శాతం నుంచి 50శాతానికి రిజర్వేషన్లు పెంచాలని పార్లమెంట్‌లోబిసి బిల్లుపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు ఆదివారం బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ, బిసి ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషన్లపై కేంద్రం విధించిన గరిష్ట పరిమితి 50శాతంను సుప్రీంకోర్టు తొలగించిందుకు ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేనందున, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం రిజర్వేషన్లను 70శాతానికి, జార్ఖండ్ ప్రభుత్వం 71శాతంకు రిజర్వేషన్లు పెంచారన్నారు. 13న ఢిల్లీలో జరిగే ఆందోళనకు ఏపీ, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా,రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్, సుధాకర్, నర్సింహ్మారావు, కిరణ్‌మాదిగ, గొల్లపల్లి దయానంద్, సైదులు, జి.అనంతయ్య, గండేటి శంకర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్నిమతాలను సమానంగా గౌరవిస్తుంది

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



క్రిస్టియన్ చర్చి ఫాదర్లతో సమావేశమైన మంత్రి తలసాని

కంటోన్మెంట్,డిసెంబర్ 11 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలను, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. క్రిస్మస్ వేడుకల నిర్వాహన క్రిస్టియన్ మత పెద్దలతో ఆదివారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో నిర్వహించిన సమావేశంలో తలసాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు అన్ని పండగలను ఘనంగా జరుపుకునే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసేస్తుందని గుర్తు చేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురసుస్కరించుకొని ఈనెల 13వ తేదీన సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన అన్ని ప్రాంతాల్లో గిఫ్ట్ ప్యాకెట్లను అందజేయడంతో పాటు నియోజకవర్గంలోని 8 ప్రాంతాల్లో డిన్నర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం 12వ తేదీన క్రిస్టియన్ల భవన నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయల వ్యయంతో రెండు ఎకరాల విస్తీర్ణంలో క్రిస్టియన్ భవనం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కురుమ హేమలత, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి, ఉప్పల తరుణి, డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు ముకుందరెడ్డి, మోహన్ రెడ్డి, క్రిస్టియన్ ప్రతినిధులు ప్రశాంత్, దయాకర్, జయరాజ్, సుదర్శన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలను మోడల్ వైకుంఠ ధామాలుగా తీర్చిదిద్దాం

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



సాయినగర్ స్మశాన వాటికలో సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, డిసెంబర్ 11 ప్రభాతవార్త: నగరంలో ఆయా ప్రాంతాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో స్మశాన వాటికలను మోడల్ వైకుంఠ దామాలుగా తీర్చిదిద్దడం జరిగిందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాక డివిజన్ సాయినగర్‌లో బస్తీ లోగల స్మశాన వాటికను డిప్యూటీ మేయర్, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. అందులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లైట్లు, రోడ్డు, నీటి వసతి, అంత్యక్రియలు చేసేందుకు ప్లాట్‌ఫాంలను తీర్చిదిద్దాలని వారికి విజ్ఞప్తి చేశారు. అందుకు వారు స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలోని జూబ్లీహిల్స్ వైకుంఠ దామం మాదిరిగా ఆయా ప్రాంతాల్లో రూ.49.24 కోట్ల వ్యయంతో 34 అందు బాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ పనులను రానున్న వర్షాకాలంలోపు పూర్తి చేసేలా చూస్తామన్నారు. ముక్తి ఘాట్‌ను ఏర్పాటు చేసి రూ.16 కోట్లతో అన్ని కులాలు, మతాల వారు ఒకే చోట దహన సంస్కారాలు చేసుకునేలా ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు.

## రోడ్ సేఫ్టీ అవగాహనపై 2కె, 5కె రన్



హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త: వాహనాలు ఉపయోగిస్తూ రహదారి వాడుతున్న ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై తెలుసుకోవడం ముఖ్యం.. సెల్‌ఫోన్‌ల వినియోగం పెరగడం, వాహనాల వేగపరిమితలు పాటించకపోవడం చిన్నపిల్లలు రోడ్లు దాటడం వంటి కారణాల వల్ల ఇటీవల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై చిన్నారులు, పెద్దల్లో అవగాహన కల్పించేందుకు 2కే, 5కే రన్‌ను నిర్వహించారు. ఈరన్‌ను మాదాపూర్ ఎసిపి జి.హనుమంతరావు జెండా ఊపి ప్రారంభించగా డైరెక్టర్ మేఘనా జూపల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో ఇద్దరు నకిలీ వైద్యులు అరెస్ట్

చార్మినార్, డిసెంబరు 11 ప్రభాతవార్త : డాక్టర్ కోర్సుకు సంబంధించి ఎటువంటి సర్టిఫికెట్లు లేకుండ పేద ప్రజలను మోసం చేసి వైద్యం అందిస్తున్న ఇద్దరు నకిలీ వైద్యులను భవానీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భవానీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజాద్ అలీ కథనం ప్రకారం.. సైపుద్దీన్ (50) పదివ తరగతి ఉత్తీర్ణుడయ్యాడు. డాక్టర్ కోర్సుకు సంబంధించి ఎటువంటి సర్టిఫికెట్లు లేకపోయినప్పటికి తలాబ్‌కట్టలో గత రెండు సంవత్సరాలు నుంచి క్లినిక్ నడుపుతున్నాడు.అదే విధంగా ఇంటర్మీడియట్ పాసై కొంతకాలం మేల్ నర్సుగా పని చేసిన మోజం (32) ఆరు నెలలుగా తలాబ్ కట్టలో కేజీఎన్ పేరుతో క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడు. ఇద్దరు నకిలీ వైద్యులు వైద్య కోసం వచ్చే పేషెంట్లు నుంచి 50 రూపాయలు ఫీజు తీసుకుని వైద్యం అందిస్తున్నారు.డాక్టర్‌కు సంబంధించి ఎటువంటి అర్హతలు లేకుండానే దర్జాగా వైద్యులుగా చలామణి అవుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు నకిలీ వైద్యులైన సైపుద్దీన్, మోజంలను అదుపులోకి తీసుకుని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.